RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జూన్ : 03 మంగళవారం సంపుటి : 29 సంచిక : 126




## అనుమతి లేకుండా డాన్స్ షో చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు?

- బీజేపీ

2లో

### మా సిబ్బంది లంచం తీసుకుంటే

# నేనే ఏసీబీకి పట్టిస్తా..

- ఆక్రమణల తొలగింపులో ఎవరి మాట వినను
- కమిషనర్ నారాయణరెడ్డి



అగ్ని న్యూస్,పొదిలి (జూన్ 2):

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే నేను ఇక్కడ ఉన్నాననీ,నా గురించి ఎవరు ఏమి అనుకున్నా సరే పట్టణాన్ని అభివృద్ధి చేసి తీరుతానని నగర పంచాయతీ కమిషనర్ నారాయణరెడ్డి తెలిపారు. పొదిలిలో ఆక్రమణలు తొలగింపులో మాత్రం ఎవరి మాట విననని,ప్రజలకు ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా నన్ను కలవవచ్చునని, ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటానని కమిషనర్ తెలిపారు. మా సిబ్బంది లంచం తీసుకుంటే నేనే ఏసీబీకి పట్టిస్తానని, మా నగర పంచాయతీ సిబ్బంది ఏదైనా ఇబ్బందులు గురి చేస్తే నాకు తెలియజేయాలని కోరారు. నేను ఇలాగే ఉంటానని కమిషనర్ నారాయణరెడ్డి అన్నారు.పొదిలి నగర పంచాయతీ ప్రజలు పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

### ఆర్టీసీ బస్టాండ్ లొ తనిఖీలు చేపట్టిన

# ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి

- పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేదని మందలింపు





అగ్ని న్యూస్,మార్కాపురం (జూన్ 2): ఆర్టీసీ బస్టాండ్‌ను జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. శుభ్రతలేమి, దోమల బెడద, అధిక ధరలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ల పనితీరును, అధికారుల నిర్లక్ష్యాన్ని తప్పుపట్టారు.వైసీపీ పాలనలో ఆర్టీసీ అప్పుల్లో కూరుకు పోయిందని విమర్శించారు.నూతన బస్సులు ప్రవేశ పెడుతున్నామని, ఎలక్ట్రిక్ బస్సులపై దృష్టి సారించామని తెలిపారు. బస్టాండ్ శుభ్రత, సేవల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# కిసాన్ మోర్చా బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి






అగ్ని న్యూస్,మార్కాపురం (జూన్ 2): జిల్లాలో కిసాన్ మోర్చా బలోపేతానికి ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుమారస్వామి పిలుపు ఇచ్చారు. కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం పట్టణంలోని వివేకానంద విద్యాపీఠం లో సోమవారం నిర్వహించారు. ప్రకాశం జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బొంతల కృష్ణ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి,కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి సన్నారెడ్డి సురేష్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కుమార స్వామి మాట్లాడుతూ దేశంలో బీజేపీ అనుకూల వాతావరణం నెలకొంది అని అన్నారు. ప్రతి నాయకుడు,కార్యకర్త పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కిసాన్‌మోర్చాను గ్రామ స్థాయిలలో కూడా కమిటీలను

2లో

### అనుమతి లేకుండా డాన్స్ షో చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు? - బీజేపీ


మొదటి పేజి తరువాయి ....

అగ్నిన్యూస్,గిద్దలూరు(జూన్2): నియోజకవర్గంలోని రాచర్ల మండలం రాచర్ల పంచాయతీ పలుగూటిపల్లి గ్రామంలో ఆదివారం డాన్స్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ఎలాంటి అనుమతి లేదు రాచర్ల ఎస్సై ఏం చేస్తున్నారు. పర్మిషన్ లేకుండా ఎలా అక్కడ డాన్స్ ప్రోగ్రాం నడిపిస్తున్నారు?రాచర్ల గ్రామంలో బిజెపి పార్టీ తరఫున పోగ్రామ్ పెడితే ఆటోకు పర్మిషన్ లేదని రెండు రోజులు ఆటో ను పోలీసు స్టేషన్ లో పెట్టుకుని ఒక్క రూపాయి ఫైన్ కూడా కట్టకుండా లోకల్ లో ఉండే రాజకీయ నాయకులకు వత్తాసు పలికి ఇబ్బంది పెట్టడం జరిగింది.మరి ఇప్పుడు పర్మిషన్ లేకుండా ఎలా అక్కడ డాన్స్ ప్రోగ్రాం నడిపిస్తున్నారు?అని రాచర్ల ఎస్సై పి. కోటేశ్వరరావును బిజెపి జిల్లా నాయకురాలు విజయలక్ష్మి యాదవ్ ప్రశ్నించారు.

## కిసాన్ మోర్చా బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

మొదటి పేజి తరువాయి ....

నియమించాలని తెలిపారు.తద్వారా కిసాన్ మోర్చా బలోపేతం అవుతుందని ఆ దిశగా ప్రయాణించాలని తెలిపారు. జాతీయ కార్యదర్శి సన్నారెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం పథకాలలో సబ్సిడీలను ఇస్తూ రైతే రాజు అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు సెగ్గెం శ్రీనివాసులు మాట్లాడుతూ కిసాన్ మోర్చా ద్వారా రైతుల సమస్యలపై వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలన్నారుజిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బొంతల కృష్ణ మాట్లాడుతూ కిసాన్ మోర్చా అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.రైతుల కోసం ప్రధాని నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. భారతదేశానికి వెన్నెముకగా నిలిచిన రైతుల కోసం కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలపాలన్నారు.. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజిని, పివి కృష్ణారావు, మద్దెల లక్ష్మి చిన్నయ్య, జీవి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు, జనరల్ సెక్రెటరీ సతీష్, గోనుగుంట్ల శ్రీధర్, పొట్టి పొట్టి సుబ్బారావు తదుపరి జిల్లా జిల్లా కిసాన్ కమిటీ రామకృష్ణారెడ్డి, ఆదినారాయణ రెడ్డి, ప్రతాప రెడ్డి, బాదరయ్య,ఎర్రగొండపాలెం మండల అధ్యక్షుడు సూర్యనారాయణ, కిసాన్ మోర్చా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఉన్నం శ్రీను, జిల్లా సెక్రెటరీ పువ్వాడినారాయణ, మురళీమోహన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ వినోద్, చంద్రశేఖర్, బిజెపి అసెంబ్లీ కన్వీనర్స్ మంచాల ప్రసాదు, కృష్ణారావు, టొబాకో బోర్డు డైరెక్టర్ వర ప్రసాద్, పట్టణ నాయకులు శివప్రసాద్, గురుమూర్తి మొదలగు నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఘనంగా వేసవి క్రీడా శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం





అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్2): శ్రీ కోడి రామమూర్తి క్రీడా సాంస్కృతిక సేవా సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ పర్యవేక్షణలో, బాలుర ఉన్నత పాఠశాలలో గత మాసం నుండి నిర్వహించిన వేసవి క్రీడా, నట శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఘనంగా ముగింపు ఉత్సవాలు నిర్వహించ బడ్డాయి.ఈ కార్యక్రమానికి సంఘ వ్యవస్థాపక కార్యదర్శి కాలంగి శ్రీనివాసులు స్వాగతం పలికారు. సభకు సంఘ అధ్యక్షులు పిన్నిక నాగేశ్వరరావు యాదవ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న సబ్ కలెక్టర్ కార్యాలయం ఏఓ అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున నిర్వహించిన ఈ చక్కటి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సంఘానికి అభినందనలు తెలిపారు.చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎం. మాధవరావు మాట్లాడుతూ, చిన్నతనంలోనే ఉన్నతమైన లక్ష్యాలను ఎన్నుకోవాలని, తల్లిదండ్రులు తగిన ప్రోత్సాహం కల్పించాలన్నారు. ఇటువంటి శిక్షణలు పిల్లల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు.మరొక ముఖ్య అతిథి డాక్టర్ వైద్య సంజీవ్ (దోర్నాల ప్రాథమిక వైద్యశాల సూపరిండెంట్, ఎముకలు-కీళ్ళు నిపుణులు మాట్లాడుతూ చిన్నారుల శారీరక దృఢత్వం ఆరోగ్యానికి బాల్య దశ నుండే పోషకాహారాన్ని అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ శిక్షణ శిబిరం ద్వారా మానసిక వికాసంతో పాటు క్రీడా మైదానంలో సహనం, ఓర్పు, పట్టుదల,సమయస్ఫూర్తి లాంటి విలువలు నేర్పబడుతున్నాయని కొనియాడారు. జిల్లా శాప్ బాక్సింగ్ కోచ్, ఔట్ సోర్సింగ్ రాష్ట్ర అధ్యక్షుడు పాణ్యం వేణు మాట్లాడుతూ క్రీడా కోటలో 3% రిజర్వేషన్ రాష్ట్రానికి ప్రత్యేకంగా కలిగిన అవకాశమని పేర్కొని, విద్యార్థులు ఈ తరహా శిక్షణల ద్వారా రాబోయే క్రీడాకారులు, శిక్షకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ నటన నైపుణ్యాన్ని ఏకపాత్ర ప్రదర్శనల ద్వారా చూపించారు. కర్రా యగ్నెస్ పల్నాటి వీరుడు బాలచంద్రుడు, పందేటి హారిని ఝాన్సీ లక్ష్మీబాయి, జాకీ ప్రణీత రుద్రమదేవి,షేక్ ఆయషి పిర్డోషి అభిమన్యుడు పాత్రల్లో మెరిశారు.అంతేకాక, జానపద నృత్యాలు కూడా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పిన్నిక శివ, తొండమల్లు పెద్ద వెంకటేశ్వర్లు, తాళ్లూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## విలువలతో కూడిన విద్య అవసరం

అగ్నిన్యూస్,గిద్దలూరు(జూన్2): గిద్దలూరు పురపాలక సంఘం పరిధిలోని శాఖ గ్రంధాలయం ఆధ్వర్యంలో ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు జరుగుతున్న వేసవి విజ్ఞాన తరగతులను సోమవారం గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువు కేవలం ఉద్యోగం కోసం కాకుండా విజ్ఞానంతో పాటు వివేకాన్ని అందించేలా ఉండాలనీ,చదువు తోపాటు చక్కని క్రమశిక్షణను అలవర్చుకొని ముఖ్యంగాతల్లితండ్రులు గురువుల పట్ల వినయ విధేయతలతో ఒదిగి ఉన్నప్పుడే భవిష్యత్తులో గొప్పవారుగా తయారవుతారనీ తెలిపారు.విద్యార్థిని విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని అనుకున్న ఆశయాలను ఆశలను సాధించి భావి తరాలవారికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు యన్.ప్రసన్న కుమారి,విశ్రాంత ఉపాధ్యాయులు బి రామిరెడ్డి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్య, తెలుగు ఉపాధ్యాయులు అలిశెట్టి బాల వెంకటేశ్వర్లు,యువప్రగతి పథం సంస్థ వ్యవస్థాపకులు ఎస్ డి ఫరూఖ్,నిత్య సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## తహసిల్దార్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమం



అగ్నిన్యూస్,తర్లుపాడు(జూన్2): మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సోమవారం మీకోసం కార్యక్రమం నిర్వహించారు. మండలంలో ఉండే ప్రజలు ప్రజా సమస్యలపై మీకోసంహో అర్జీలు సమర్పించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని మండల తహసిల్దార్ కె. కిషోర్ కుమార్ తెలియజేశారు.మీకోసం కార్యక్రమం ప్రతి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని, సోమవారం నిర్వహించిన మీ కోసం లో 6 అర్జీలు వచ్చాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి బి. చంద్రశేఖర్, మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్కృష్ణవేణి, హౌసింగ్ సి ఓ శ్రీదేవి,మండల ఎలక్ట్రికల్ ఏఈ హనుమాన్ నాయక్,అగ్రికల్చర్ ఏఇఓ దేవేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## పోతలపాడు సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన డిఎల్పిఓ భాస్కర్ రెడ్డి



అగ్నిన్యూస్,తర్లుపాడు(జూన్2): మండలంలోని పోతలపాడు గ్రామంలో గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని జిల్లా కలెక్టర్ కుఫిర్యాదు అందిన నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం గ్రామ సచివాలయ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించినట్లు భాస్కర్ రెడ్డి వెల్లడించారు. పంచాయతీలో దేనికి ఎంత ఖర్చు చేశారో రికార్డులను పరిశీలించి దానికి సంబంధించిన నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని, తదుపరి జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను పాటిస్తామని డియల్ డిఓ భాస్కర్ రెడ్డి అన్నారు. పంచాయతీ నిధులు దుర్వినియోగం అయినట్లుగా ఉడుముల. చిన్నపరెడ్డిహౌహౌఫిర్యాదు చేసినట్లు భాస్కర్ రెడ్డి తెలిపారు.

## చెట్లు నాటండి ప్రకృతిని కాపాడండి



అగ్నిన్యూస్,గిద్దలూరు(జూన్2): పట్టణంలోని తహసీల్దార్ ఆఫీస్ ఆవరణము నందు రెండు కానుగ చెట్లను నాటడం జరిగింది. కమ్యూనిటీ హెల్త్ అధికారి అబీబ్ ఖాన్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. చెట్లు పెరిగి పెద్దయిన తర్వాత మానవాళికి ఆక్సీజన్ అందించి మానవాలిని కాపాడతాయన్న నమ్మకంతో చెట్లు నాటుతున్నామని వారు తెలిపారు. దేవాలయాల దగ్గర ఎవరికైనా అవసరమైతే కదంబం చెట్లు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లర్ సురభయ్య, రంగస్వామి పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన ఇండిపెండెంట్ అభ్యర్థి పొట్టి వెంకట సుబ్బారావు



అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్2):గతంలో బీజేపీ లో కిసాన్ మోర్చాలో కీలక పాత్ర పోషించిన పొట్టి వెంకట సుబ్బారావు సార్వత్రిక ఎన్నికలలో ఇండిపెండెంట్ గా పోటీ చేసి ఓడిపోయారు.ఏదో చేద్దాం అనుకుంటే ఏదో అయ్యేసరికి తిరిగి బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి ఆధ్వర్యంలో బీజేపీ సొంతగూటికి చేరారు.సోమావారం స్థానిక వివేకానంద విద్యాపీఠం నందు కిసాన్ మోర్చా కార్యవర్గ సమావేశంలో పొట్టి వెంకట సుబ్బారావు బీజేపీ లో చేరారు.అనివార్య కారణాల వల్ల ఇండిపెండెంట్ గా విరమించుకొని బీజేపీ లో చేరానని పొట్టి సుబ్బారావు తెలిపారు. ఇక ఏ పార్టీలో చేరేది లేదని జీవితాంతం బీజేపీ తోనే నా ప్రయాణం అని తేల్చి చెప్పారు.నా వంతు బాధ్యతలను నిర్వర్తిస్తాని అన్నారు.ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బొంతల కృష్ణ, బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజిని, కన్వీనర్ కృష్ణారావు జిల్లా సెక్రటరీ చెన్నయ్య, టౌన్ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## సుజనా చౌదరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి



అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్2):బిజెపి రాష్ట్ర నాయకులు, విజయవాడ నగర పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు వై. సుజనా చౌదరికి ఆ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేశారు.




## ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో సరిహద్దు బోర్డులు ఏర్పాటు

అగ్నిన్యూస్,కొమరోలు(జూన్2):కొమరోలు మండల పరిధిలోని రహదారులపై సోమవారం స్థానిక ఎస్సై నాగరాజు సరిహద్దు,సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారి, అమరావతి కడప రాష్ట్రీయ రహదారి, గిద్దలూరు, కొమరోలు రహదారులపై కొమరోలు పోలీస్ స్టేషన్ సరిహద్దు పరిధిని సూచిస్తూ సీఐ రామకోటయ్య, ఎస్ఐ నాగరాజు నంబర్లతో కూడిన బోర్డులు ఏర్పాటు చేశారు. అత్యవసర సమయంలో వాహనదారులు ప్రజలు సంప్రదించేందుకు ఈ బోర్డులోని ఫోన్ నంబర్లు ఉపయోగ పడతాయని ఎస్ఐ నాగరాజు తెలిపారు.

## కాపు సంఘం ఆధ్వర్యంలో దుత్తా బాల ఈశ్వరయ్య కు ఘన సన్మానం



అగ్నిన్యూస్,గిద్దలూరు(జూన్2): గిద్దలూరు కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకు అధ్యక్షులుగా దుత్తా బాల ఈశ్వరయ్య ఎన్నికైన శుభ సందర్భంగా సోమవారం ఆత్మీయ సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాపు టీచర్స్, ఉద్యోగస్తులు పలువురు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:

## పేదలకు నివాస స్థలాలు ఇవ్వాలి - సీపీఐ, కాంగ్రెస్ డిమాండ్



అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్2):అర్హులైన పేదలందరికీ నివాస స్థలాలు మంజూరు చేయాలని అనేక సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నప్పటికీ పాలకవర్గాలు స్పందించకపోవడం దారుణమని, కావున ఇప్పటికైనా స్థలాలు మంజూరు చేయాలని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందె నాసరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నివాస స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ కే కాశిం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాసరయ్య మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే అర్హులందరికీ ఎలాంటి పక్షపాతం లేకుండా నివాస స్థలాలు మంజూరు చేస్తామని ప్రకటించిన ఎన్డీఏ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా నేటికీ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని విమర్శించారు. పట్టణంలో వేలాది మంది కార్మికులు నివాసాలు లేక మరోవైపు వేలకు వేలు అద్దెలు కట్టలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాసరయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ కె కాశిం మాట్లాడుతూ నివాస స్థలాల కోసం భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. పట్టణంలో రెండు సెంట్లు, రూరల్ ఏరియాలో మూడు సెంట్లు చొప్పున నివాస స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలతో మరోవైపు చాలిచాలని వేతనాలతో కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలని ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి ఎస్ కె కాశిం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుసేన్, తర్లుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ నాగూర్ వలి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు రెహనా భాను, సీపీఐ నాయకులు దుప్పట్ల కాశయ్య, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షులు ఎస్ కె . నాగూరువలి, ఏఐటీయూసీ నాయకులు కేశవరావులు పాల్గొన్నారు.



## జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 విజేతలకు అభినందనలు

అగ్నిన్యూస్,కంభం(జూన్2): ఆల్ఫా హై స్కూల్, కంభం కి గర్వకారణంగా, మా పూర్వ విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 లో సాధించిన అద్భుత విజయాలను ఆనందంగా ప్రకటిస్తున్నామనీ స్కూల్ డైరెక్టర్ మాలకొండరెడ్డి, ప్రిన్సిపాల్ రీతీష్ టి. నాయర్ లు తెలిపారు. ఎం. రవిచంద్ర ఆల్ ఇండియా 8వ ర్యాంక్, బి ఏ ఆగస్టిన్ ఆల్ ఇండియా 3282వ ర్యాంక్, ఎస్. ఇంద్రసేనారెడ్డి ఆల్ ఇండియా 3292వ ర్యాంక్, జె. నరేంద్ర ఆల్ ఇండియా 5941వ ర్యాంక్ సాధించారని, ఈ అసాధారణ విజయం విద్యార్థుల కృషి, సంకల్పం, విద్యా నైపుణ్యానికి నిదర్శనమని స్కూల్ డైరెక్టర్ మాలకొండరెడ్డి, ప్రిన్సిపాల్ రీతీష్ టి. నాయర్ తెలిపారు. విజేతలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి విద్యార్థులు చూపిన కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఆల్ఫా స్కూల్ కి గర్వకారణమన్నారు. విద్యార్థులు తమ విజయానికి ఆల్ఫా హై స్కూల్ నిర్వహించిన ప్రత్యేకమైన అడ్వాన్స్ ఐఐటి స్పార్క్ ప్రోగ్రాం, ఒలంపియాడ్ ఫౌండేషన్ ప్రోగ్రాంలను ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. ఈ ప్రోగ్రామ్స్ వారిలో జాతీయ స్థాయి పోటీ పరీక్షలపై అవగాహన పెంచడమే కాకుండా, బలమైన కాన్సెప్ట్ క్లారిటీ, అనలిటికల్ థింకింగ్‌ను అభివృద్ధి చేశాయనీ ఈ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యార్థులకు చిన్న వయసులోనే లక్ష్యంపై దృష్టి నిలిపే తర్ఫీదు లభించిందనీ దీన్నే వారు తమ విజయానికి ఆధారంగా పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ రీతీష్ టి. నాయర్ అభినందిస్తూ చెప్పారు. ఈ విజయం మా ఉపాధ్యాయుల నిబద్ధత, విద్యార్థుల అంకితభావం, వారి కుటుంబాల మద్దతును ప్రతిబింబిస్తోంది. నాలుగు మందీ ర్యాంకర్లను చూస్తే ప్రామాణికమైన మార్గదర్శనం, గట్టి ప్రాథమిక బేస్ ఎలా ప్రభావాన్ని చూపుతాయో అర్థమవుతుంది. వారందరికీ భవిష్యత్తులో విజయం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. విజేతలందరికి, వారి కుటుంబాలకు, మొత్తం ఆల్ఫా హై స్కూల్ కమ్యూనిటీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న గోమాతలను రక్షించిన దుద్దుకూరు గ్రామస్తులు - హిందూ చైతన్య వేదిక



(అగ్ని ప్రతినిధి,బాపట్ల)

బాపట్ల జిల్లా, ఇంకొల్లు మండలం, దుద్దుకూరు గ్రామ ప్రజలు రెండు రోజుల క్రితం అక్రమంగా, చట్ట వ్యతిరేకంగా రెండు ఆటోలలో తరలిస్తున్న గోమాతలను హిందూ చైతన్య వేదిక గ్రామ ధార్మిక జట్టు అత్యంత చాకచక్యంగా ఆటోలను అడ్డగించి పట్టుకొని గోవులను దుర్మార్గులు, నరరూప రాక్షసుల పరం కాకుండా కాపాడారు.  వాటికి గత రెండు రోజుల నుంచి  ఆహారము,నీరు అందిస్తూ, వైద్య పరీక్షలు చేయించారు. వీఆర్వో, వెటర్నరీ డిస్పెన్సరీ డాక్టర్ ఏ.ఎస్.ఐ సమక్షంలో గోవులకు వైద్య పరీక్షలు చేసి మధ్యవర్తి హామీ ద్వారా పోలీసు వారి సమక్షంలో పంచనామా నిర్వహించి సనాతన జీవన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న నెల్లూరు లోని కృష్ణపట్నం పోర్టు దగ్గర గల నందగోకుల ట్రస్ట్ గోశాలకు గోవులను తరలించుట జరిగినది.తదనంతరం పారిపోయిన ఆటో డ్రైవర్లను, గోవులను అక్రమంగా తరలిస్తున్న యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఈ అక్రమ గోవుల రవాణా మాఫియా పై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ ఇంకొల్లు పోలీస్ స్టేషన్ లో ఏ. యస్ . ఐ ని కలిసి గ్రామస్తులు, హిందూ చైతన్య వేదిక ధార్మిక జట్టు ఆధ్వర్యంలో కంప్లైంట్ ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో బండారు జ్వాలా నరసింహం, (జిల్లా సంయోజక్ , హిందూ చైతన్య వేదిక) గ్రామ ధార్మిక జట్టు మాదాల శ్రీనివాసరావు, గురుపాటి వాసు, గురుపాటి వీరాంజనేయులు, వేరువ వెంకటేశ్వర్లు, కంచర్లపల్లి వాసు, కంచర్లపల్లి వెంకటేష్, నల్లూరి రవీంద్ర , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కు 79 ఫిర్యాదులు




అగ్ని న్యూస్,ఒంగోలు  (జూన్ 2): ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కరించేందుకు సోమవారం ప్రకాశం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో  ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(మీ కోసం) కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో వారి సమస్యలను ధైర్యంగా పోలీస్ అధికారులకు విన్నవించుకున్నారు. అధికారులు ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త,అత్తారింటి వేధింపులు, జాబ్ మోసాలు, భూ వివాదాలు మరియు ఇతర సమస్యల గురించి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఆయా ఫిర్యాదులపై అధికారులు సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి పిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహిళ డిఎస్పీ రమణ కుమార్, సిసియస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ఎస్సీ ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



RK అగ్నిన్యూస్ The Power Of Truth
3 మంగళవారం , జూన్ 2025




# చదరంగం తో మానసిక ధృడత్వం



అగ్ని న్యూస్, మార్కాపురం (జూన్ 2): శాఖా గ్రంథాలయం లో వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే కథలు చెప్పించుట,పుస్తకములు చదివించుట,చిత్రలేఖనము,చదరంగం నేర్పించుట,వివిధ రకాల ఆటలు ఆడించుట జరిగినది.సచివాలయం మహిళా పోలీస్ కుమారి వై.శిరీష విద్యార్థిని విద్యార్థులకు యోగ గురించి, సత్ప్రవర్తన గురించి, జనరల్ నాలెడ్జ్,సైన్స్ ,వాతావరణం మరియు వ్యక్తిత్వ వికాసం గురించి వివరించుట జరిగినది. ఈ వేసవి సెలవలలో ప్రతిరోజు గ్రంథాలయంను ఉపయోగించుకొనవలసినదిగా గ్రంథపాలకులు జి.వి.శివారెడ్డి కోరారు. చదరంగం ఆడటం వల్ల మానసిక ధృడత్వం వస్తుంది అని అన్నారు.






# నూతన గృహ ప్రవేశ మహోత్సవ ఆహ్వానం

05-06-2025 తేదీ న జరుగు గృహప్రవేశ కార్యక్రమానికి

మరియు

నా కుమారుడు కొప్పుల వెంకట సాయి లోకేష్





పుట్టినరోజు వేడుకకు (సాయంత్రం 7:00 గంటలకు)

హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాను

మా ఆహ్వానాన్ని స్వీకరించి
మమ్మల్ని ఆనందింప చేస్తారని ఆశిస్తూ.....

ఇట్లు : కొప్పుల శ్రీనివాసులు
మార్కాపూర్ పట్టణ టిడిపి క్లస్టర్ ఇంచార్జ్



V GROW DEVELOPERS

సిరి క్షేత్రం



తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

60 ఎకరాల విస్తీర్ణంలో

గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే

మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్

మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822

30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.

కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ

... Enter to Learn - Leave to Serve ...

# ఆంధ్రకేసరి విద్యాకేంద్రం

## జూనియర్, డిగ్రీ & పి.జీ. కళాశాల

(విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్, న్యూఢిల్లీకి అనుబంధము)

ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర, అంజయ్య రోడ్, ఒంగోలు. www.akvk.in

ఫోన్ : 08592-233077, 221349, సెల్: 83310 41187, 88, 89




## PRIVATE COLLEGE

| ఇంటర్మీడియట్ కోర్సులు | | డిగ్రీ కోర్సులు | | పి.జి. కోర్సులు |
|---|---|---|---|---|
| M.P.C | C.E.C | B.Sc | B.C.A | M.Sc |
| Bi.P.C | H.E.C | B.Com | B.A | M.Com |
| M.E.C | M.L.T | | | |

ANU Distance Education

HOSTEL Facility Available



BUS Facility Available

### ఎగ్జిక్యూటివ్ కమిటి

అధ్యక్షులు : శ్రీ మండవ నాగేశ్వర రావు
ఉపాధ్యక్షులు : డా.లక్కిరెడ్డి సునీల్ కుమార్ రెడ్డి
కార్యదర్శి : శ్రీ పల్లాపు చెంచురామయ్య
సహకార్యదర్శి : డా. అబ్బరాజు అమృతవల్లీ దేవి
కోశాధికారి : శ్రీ కొండూరు రాజేష్
సభ్యులు : శ్రీ తడికమళ్ళ హరిప్రసాదరావు
శ్రీ మక్కపాటి వెంకటేశ్వరరావు
శ్రీ కాలే మస్తాన్ రావు
శ్రీ శింగోతు ఏడుకొండలు

### జనరల్ బాడీ మెంబర్లు

శ్రీ కొల్లా దశపతిరావు
శ్రీ బాలు సుబ్బారావు
శ్రీ ముప్పూరి చంద్రశేఖర్
డా. చిన్ని హిమబిందు
డా. సూర పెంచల రెడ్డి
శ్రీ కోలగట్ల వెంకటేశ్వర రెడ్డి
శ్రీ కాళంరాజు రామకృష్ణ
శ్రీ వెన్నెల శ్రీనివాసరావు
శ్రీ వరదా ఓబులేసు
శ్రీ నల్లమల్లి కోటిసూర్యనారాయణ
శ్రీ అల్లమనేని నాగేశ్వరరావు
శ్రీ నారిపెద్ది గోపాలరావు
శ్రీ గుడిపూడి సుబ్బారావు
శ్రీ బత్తిన మహేష్
డా. కొమ్మి నరసింగరావు
శ్రీ చిలమకూరి వేంకట రామకృష్ణారావు
డా. గాలి లక్ష్మీసుధారాణి
శ్రీ పరుచూరి వెంకట రంగనాధం
శ్రీ చక్కా తిరువాయు కుమార్
శ్రీ పాబోలు ఈశ్వరయ్య
శ్రీ శిఖాకొల్లి సాంబశివరావు
శ్రీ రావినూతల రామప్రసాద్ (కళాశాల ఆడిటర్)

| President : | Secretary & Correspondent : | Treasurer : |
|---|---|---|
| Sri Mandava Nageswara Rao | Sri Pallapu Chenchu Ramaiah | Sri Condoor Rajesh |
| Vice President : | Joint Secretary : | Principal : |
| Dr. L. Suneel Kumar Reddy | Dr. Abbaraju Amrutha Valli Devi | Sri K. Venkateswara Reddy |


Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)